నతప్పుకి దేవుని ప్రార్థించాడు. తహశీలుదారు గారు చుట్టాన్ని వెనక వేసుకొని యింటికొచ్చాడు. "వీరెవరండీ" అంది కాంతం చుట్టం కురాన్ని చూచి. "మేనల్లుడే" అన్నాడు తహశీలుదారుగారు "ఎప్పుడొచ్చారేమిటండీ" అంది కాంతం చుట్టంతో. చుట్టానికి దడపట్టుకుంది "రాత్రి వచ్చాననండీ" అన్నాడు చుట్టం. "మాయిల్లు పావనం అయిందండీ" అంది కాంతం. ఆఖరుమాట వినేసరికి చుట్టానికి పంచప్రాణాలు పోయాయి. ఏం కొంప మునుగుతుందో అని. ఇష్టదేవతని ప్రార్థించుకొంటున్నాడు. "రాత్రి వచ్చాడే" అన్నాడు తహశీలుదారుగారు "అవునుగాని నీవు రాత్రి గ్రామానికివెళ్ళి యెప్పుడేంటిరావటం? జాడాజబాబులేదు" అన్నారు తహశీలుదారుగారు కాంతంతో అయిరానికల్ గా మాట్లాడుతున్నారనుకొని ఒహో చిరునవ్వు నవ్వింది కాంతం. భోజనానికి లేవమంది కాంతం ఇద్దరూ లేచారు పీటలమీద కూర్చున్నారు రాత్రి దోమలు కుట్టడంచేత వంటినిండా చుట్టానికి దద్దుర్లు కనబడుతున్నాయి చుట్టాన్ని చూచి కాంతం "వంటినిండా దద్దురెలా మిటండి" అంది "మాయింటి దోమలు" అన్నాడు చుట్టం. "రాత్రి యెక్కడ పడుకొన్నారేమిటి ?" అంది కాంతం. బయట నుంచంమీద" అన్నాడు చుట్టం నెమ్మదిగా. ఆమాట వినేసరికి కాంతం అదరిపడింది. "ఆఫ్టర్ డెత్ డిడాక్టర్" అయిపోయిందానికి విచారిస్తే లాభంలేదనుకొంది చుట్టంవల్ల తప్పులేదనుకొని ఒహో చిరునవ్వునవ్వింది చుట్టం కేసిచూస్తూ. మేనల్లుణ్ని కాబట్టి తప్పులేదను కుంటూ తన ఆమోదమును మందహాసంద్వారా చూపాడు చుట్టం కాంతపట్ల.

## అందుకు సందేహమా ?


ఆదుర్తి టసీతారామచంద్రరావుగారు.

రమేశం మొదలియారు చేతినిసంచి తగిలించుకొని మైసూరు రైల్వేస్టేషనుకు వచ్చెను. చెన్నపురికి టికెట్టు తీసికొని రైలెక్కెను మైసూరు నుండి రైలు బయలుదేరెను. మధ్యాహ్నము 12 గంటలయింది. మండు వేసవికాలము. రైలులోని వారందరు ఎండవేడిమియొక్క చెమటచే బాధపడలేక ఫాన్స్ తో విసరుకొనుచుండిరి. రమేశం ధూమశకటారోహణాంతరమున చెమట పోయుచుండుటచే తానుధరించిన చొక్కాను తీసి దగ్గిరయుంచుకొనెను. బనియను మాత్రము తీయలేదు. శరీరము నల్లత్రాచుపాము రంగును పోలియున్నది. అతడు ధనవంతుడైనను వదనము మాత్రము నల్లనిదై సౌందర్యవిహీనమై స్ఫోటకపుమచ్చలుగలిగి చూచుటకు వికారముగా యుండెను. అతని సౌందర్య మెట్లున్నను ఇప్పటి నవనాగరికా పద్ధతిలో యారితేరినవాడని చెప్పక తప్పదు.

తెనుగు నేర్చుకొనుటకై రమేశం చెన్నపురి పోవుచుండెను. ఆంగ్లేయవిద్య మూడవఫారము వరకు చదివి మూడు దండయాత్రలుకొట్టి అంతటతో మానుకొనెను. రైలు చెన్నపురి సెంట్రలు స్టేషనులో యాగింది. పత్రికలమ్మువారు "భారతి, గృహలక్ష్మి, వినోదిని, నెరజాణ" అని కేకలువేయుచుండిరి. రమేశం ఒక నెరజాణపత్రిక కొని చదువుతూ సెంట్రలుస్టేషనులో నిలువబడ్డాడు. ఒక రిక్షాబండివాడు రమేశం చేతులుపట్టు

కొని లాగుచుండగా "రామస్వామి మొద లియారుసత్రమున కెంత పుచ్చుకొనెదవని" యడిగెను. అంతట బండివాడు "రెండు అ ణాలిచ్చిన చాలుబాబూ" అని యనెను. రమేశం రిక్షాలో నెక్కేడు. అతనికి రిక్షా చూచుసరికి చాలా ఆశ్చర్యమువేసింది. ఎం దువలననగా పుట్టింది పెరిగింది పల్లెటూరు. తండ్రిగారి పట్టుదలవలన ఆంగ్లేయ విద్యా భ్యాసముకై మైసూరువచ్చెను. కొంతసేప టికి రమేశం సత్రంచేరుకొన్నాడు. భోజనాం తరముకొంతసేపాయన విశ్రమించాడు.

4 గంటలయ్యెను. బజారులో జనసమ ర్దన యెక్కువయింది. రమేశం కొంచెము ఉపహారమును తీసికొని నూతన భాషాభ్యా సార్థమై పయనమయ్యెను. ఆయన యీవి నింగు బజారునకువచ్చెను. అచ్చటికి మళ యాళపు టంత్యజుడు చెప్పులుకుట్టుచు "చె ప్పులు గిప్పులు కుట్టెదను, చెప్పులు గిప్పు లు కుట్టెదను" అని కేకలు వేయుచుం డెను. ఆమాటలు మన కథానాయకుని చె వులపడెగా, వెంటనే మన కథానాయకుడ చ్చటికివచ్చి చెప్పులు కుట్టువానితో నీవు మాటాడినది ఏభాషయని కన్నడభాషలో అడిగెను. అంత్యజుడు "అయ్యా, తెనుగు భాషయని కన్నడభాషలో బదులిచ్చె ను. రమేశం అట్లయిన ఆమాటలు మరల




పలుకుమన్నాడు. అంత్యజుడు అట్లుచేసెను. రమే శం బలుమారు "చెప్పులు, గిప్పులు గుట్టుతా ను" అని పఠించుచు పోవుచుండెను.

కొంతదూరము నడచువరకక్కడ ఇద్దరు స్నే హితులు మాట్లాడుకొనుచు సంభాషణమధ్యను "అందుకు సందేహమా" యని ఒకడనెను. రమే శమామాటలువిన్నాడు. ఆయనవారలయొద్దకేగి మీరు మాట్లాడినభాష ఏభాషయని ఆంగ్లభా షలో యడిగెను. వారాతనికి వారుపలికిన తెను గుపదముల చెప్పిరి. మనకథానాయకుని సంతో ష మెంతనిచెప్పగలయు. ఆయన హృదయము నందప్పుడే రెండు తెనుగుపదములు నాటుకొని నవి. మాటిమాటికి "చెప్పులుగిప్పులు కుట్టెదను, అందుకు సందేహమా" యను రెండు నూతన భాషాపదములు తలపున తెచ్చుకొనుచూ జను చుండెను.

ఆయన మార్కెటునకు వచ్చెను. అచ్చటొక స్త్రీ పచ్చిమిరపకాయల దీసికొని అంగడివానిని " యింకారెండూ వెయ్యి " ఇంకారెండు వెయ్యి" అని కొనరుచుండెను. రమేశము కామాటలువిన వచ్చెను. రమేశమా స్త్రీని మరల ఆమాటలొక సారి పల్కుమనెను. ఆపెయట్లుచేసెను.

రమేశమా మాటనుకూడా తనహృదయ ఫలకముపై చిత్రించుకొని తానదివరలో నేర్చు కొన్న నూతన భాషాపదములను " చెప్పులు, గిప్పులు కుట్టెకను, " అందుకు సందేహమా, " యింకా రెండువెయ్యి " యింకారెండు వెయ్యి" అని జ్ఞాపకముచేసి కొని మననముచేయుచు తన బసకు మఱలుచుండెను.

సూర్యుడస్తాద్రికేగెను. అంతట కుంకుమవలె మెఱ్ఱనైన సూర్యకిరణములచేత సంధ్యారాగము కలిగి పడమటి దిక్కనెడి స్త్రీనలంకరించి అప్పుడే మాసిపోయెను.

పట్టణమంతయు విద్యుద్దీపములచే నలంకరింపబడి నేత్రానందమై యుండెను.

రాత్రి 8 గంటలైనది. భోజనారంభమైన రమేశము పూటకూళ్లింటికి వేంచేసెను. ఆగృహమునం దనేక గదులు కలవు. బ్రాహ్మణులకు, వైశ్యులకు మొదలగు వారికందరికిని ప్రత్యేకప్రత్యేకముగా గదులమర్చబడియున్నవి. రమేశం బ్రాహ్మణేతరగది యని తలచి వైశ్యులగదిలోనికిజని యొకపీఠమునం దాసీనుడయ్యెను. వంటబ్రాహ్మణులు భోజనపదార్థముల వడ్డించుచుండిరి. అతిథులు తాముధరించిన కోట్లసయితము వదలకయే భోజనమునకు కూర్చొనిరి. మరికొందరు పాదరక్షలను విడువకయే పీఠములం దాసీనులైరి అహా! ఏమి! వారి నూతనఆచారము. ఏమీవీరి పాశ్చాత్య విజ్ఞాన సంసర్గ మహిమ. పవిత్రమైన వారి హిందూధర్మ సూత్రముల వారేల విసర్జింపవలయునో ! విద్యార్థులారా ! మీరిట్లు చేయకుడు. పవిత్రమైన ఆర్యధర్మముల మరువకుడు. పాఠకమహాశయులారా ఇక మన కథాకాలక్షేప సందర్భమున కొత్తము.

మన కథానాయకుడు బనియన్ తీయకయే కూర్చొని తానొనర్చిన నూతనభాషా నైపుణ్యమును గనుపరవ " చెప్పులు, గిప్పులు కుట్టెదను, చెప్పులుగిప్పులు కుట్టెదను " అనెను. వైశ్య సోదరులందరొకసారి యీనూతనమనిషి వంక చూచిరి. అతనిముఖము పరీక్షించిరి. వారందరి మానసము లందనుమాన బీజములు మొలకెత్తెను.

వారాతనిని " నీవంత్యజుడవా "! యని ప్రశ్నించిరి. పాపము ! రమేశం తనమాటలకు వారుజవాబిచ్చు చున్నారని దలచి " అందుకుసందేహమా" యనెను. వైశ్యబృందము యొక్క యనుమానము నిజమయ్యెను, వారుమరల "నిజముగానా " యనిరి. రమేశమందుకు సందేహమాయని జవాబొసగెను. వైశ్యసోదరులు వారెట్టదుస్తులతో భోంచేయ నిచ్చగించినను అంత్యజుని సహపంక్తి కోర్వక తటాలున లేచి బెత్తములతో పాపమీ ? అమాయకపు రమేశమును కుమ్మించుచుండిరి.

రమేశ మంతటితో యూరుకొనక తనభాషా పరిచయమును కనుబరుప " ఇంకారెండువెయ్యి ఇంకారెండువెయ్యి " అనెను. హోటలులోయున్నవారందరు గుమికూడిరి. వానిని పిచ్చివానిని గాతలచి వెడలగొట్టిరి. ఆహా ! రమేశముగారి నూతన భాషాభ్యాసోద్యోగ మెట్టిఫలిత మొసంగెను. సమాప్తము.

432